'విద్యుత్ అంతరాయం కల్పించొద్దు'

పనులను తనిఖీ చేస్తున్న ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

అశ్వారావుపేట, ఏప్రిల్ 23 : విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్పించొద్దని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కె.వరుణ్‌రెడ్డి స్థానిక డిస్కం అధికారులను ఆదేశించారు. పామాయిల్ తోటల్లో విద్యుత్ లైన్ల పరిష్కార చర్యలపై ఆరా తీశారు. అశ్వారావుపేట సర్కిల్ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట, నారంవారిగూడెం, అచ్యుతాపురం, దమ్మపేట మండలం గండుగులపల్లి, అంకంపాలెం, పట్వారీగూడెం, మల్కారం 11 కేవీ సబ్‌స్టేషన్లు లైన్లు, 33కేవీ సబ్‌స్టేషన్లు, వాటి పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్లను తనిఖీచేశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు దృష్టి సారించాలని సూచించారు. తాత్కాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట వరంగల్ కార్పొరేషన్ ఏడీ(టెక్నికల్) హుస్సేన్, ఎంఆర్‌టీ డీఈ రమేశ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ఈ కె.రమేశ్, ఎస్ఏవో మురళి, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ డీఈలు నందు, జశ్వంత్, ఏడీఈ బి.వెంకటేశ్వర్లు, ఏఈలు మహేష్, శరత్, సంతోష్, సాయి ఉన్నారు.

మహ-బాద్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం

కవితకు జ్ఞాపిక అందిస్తున్న నాయకులు

భద్రాచలం, ఏప్రిల్ 23: మహ-బాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కమిటీ బాధ్యులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ అన్నారు. మహ-బాద్‌లో మంగళవారం కవిత నామినేషన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఆమెకు భద్రాచలం సీతారామచంద్రస్వామి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ తప్పక గెలుస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కోలా రాజు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, ఏప్రిల్ 23: మాలోత్ కవిత నామినేషన్ కార్యక్రమానికి జడ్పీటీసీ మెంబర్ కామిరెడ్డి శ్రీలత, మండల నాయకులు హాజరయ్యారు. అభ్యర్థి కవితకు శుభాకాంక్షలు తెలిపారు. బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాసరావు, తిరుపతి ఏసోబు, సోము లక్ష్మీచైతన్య రెడ్డి పాల్గొన్నారు.

వస్త్రాలు పంపిణీ

అశ్వాపురం, ఏప్రిల్ 23: మండలంలోని దాదాపు 500 మంది వృద్ధులు, దివ్యాంగులకు వస్త్రాలను ఆదిపరాశక్తి ఆలయ కమిటీ తరపున ఎంపీపీ ముత్తినేని సుజాత మంగళవారం పంపిణీ చేవారు. అశ్వాపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ షరీఫ్, యక్కటి పున్నారెడ్డి, వలబోజు మురళీకృష్ణ, మొర్విినేని చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఊరచెరువు అభివృద్ధికి 'రోటరీ' నిధులు

బూర్గంపహాడ్, ఏప్రిల్ 23: మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోగల ఊరచెరువు అభివృద్ధికి రోటరీ క్లబ్ నుంచి రూ.30లక్షలు మంజూరు చేయించినట్లు డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి చెప్పారు. ఆయన మంగళవారం ఈ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ పనులు వచ్చే నెలలో ప్రారంభమవుతాయని అన్నారు. ఐటీసీ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

బాల్య వివాహాలు జరగకుండా చూడాలి

చండ్రుగొండ, ఏప్రిల్ 23: గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగకుండా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చూడాలని సీడీపీవో నిర్మలాజ్యోతి అన్నారు. స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయంలో మంగళవారం సెక్టార్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలతో పిల్లలకు కలిగే నష్టాలు, తలెత్తే చట్టపరమైన ఇబ్బందులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

బడికి డుమ్మా కొట్టిన ఉపాధ్యాయుడిపై వేటు

ములకలపల్లి, ఏప్రిల్ 23: మండలంలోని తిమ్మంపేట పంచాయతీ ఆనందాపురం ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ సెకండరీ గ్రేడ్ టీచర్ ఎల్.కృష్ణను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ మంగళవారం సస్పెండ్ చేశారు. ఈ నెల 18న ఈ ఉపాధ్యాయుడు పాఠశాలకు డుమ్మా కొట్టారు. ఉదయం బడికి వెళ్లిన విద్యార్థులు.. తలుపులు కూడా తీయకపోవడం, ఉపాధ్యాయుడు కూడా లేకపోవడంతో వీధుల్లో ఆటలకు వెళ్లారు. దీనిపై 'ఆ సారు.. బడి ఎగ్గొట్టారు..!' శీర్షికన ఈ నెల 18న 'నమస్తే తెలంగాణ'లో వార్త ప్రచురితమైంది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. తాజాగా.. ఆ నిర్లక్ష్యపు ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు పడింది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

CHANGE OF NAME

I, NAGUALAVANCHA ROJA (OLD NAME) R/O. H NO. 1-1, Banjara Village, Yerrupalem Mandal,Khammam District, Telangana - 507201, Hereby changed my name as NAGULAVANCHA ROJA (NEW NAME) W/O. NAGULA VANCHA SAI RAM. HENCEFORTH, I SHALL BE CALLED AS NAGULAVANCHA ROJA for all purposes.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అక్కడక్కడ సమస్యలు.. అక్కడికక్కడే ఆదేశాలు

పాఠశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

పినపాక, ఏప్రిల్ 23: మండలంలో మంగళవారం కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల పర్యటించారు. అక్కడక్కడ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. పాండురంగాపురం గ్రామంలోని ఎంపీయూపీఎస్‌లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మంచినీటి సంపును పాఠశాలకు దూరంగా నిర్మిస్తుండడాన్ని గమనించారు. దానిని పాఠశాలకు దగ్గరగా నిర్మించాలని, నిర్మాణ పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తమ గ్రామానికి పది రోజుల నుంచి మంచి నీరు రావడం లేదని కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. వెంటనే పైప్‌లైన్ వేసి, మంచినీటిని సరఫరా చేయాలని ఎంపీడీవోను, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సుందరయ్య నగర్ గొత్తికోయ ఆవాసాలను సందర్శించారు. అక్కడి గొత్తికోయలతో మాట్లాడారు. సమస్యలు-సదుపాయాలపై ఆరా తీశారు. అక్కడి అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్లుగాతెలుసుకుని, మూడు రోజుల్లో డిప్యూటేషన్‌పై వేరొక టీచర్‌ను నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాండురంగాపురం పాతగుంపునకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని, ఎంపీడీవోను ఆదేశించారు. సుందరయ్య నగర్ నుంచి అక్కినపల్లి మల్లారం గ్రామం వరకు రోడ్డు నిర్మాణాన్ని ఎన్నికల తర్వాత చేపడతామని స్థానికులతో చెప్పారు. జానంపేట జడ్పీ హైస్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అన్ని బూత్‌లలో ఫ్యాన్లు, లైట్ల ఏర్పాటుతోపాటు మరమ్మతు పనులను వారం రోజుల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ విద్యాచందన, ఈఈ తిరుమలేష్, తహసీల్దార్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలు.. 'శక్తి'గా ఎదిగారు..!

సర్టిఫికెట్లు అందజేస్తున్న పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, ఏప్రిల్ 23: ఔను.. ఆ గిరిజన మహిళలు 'శక్తి'గా ఎదిగారు..! ఉక్కు కడ్డీని వేడి చేస్తే.. కావాల్సిన రూపంలోకి మార్చొచ్చు. అలాగే, ఏమీ తెలియని ఆ గిరిజన మహిళలు.. వృత్తి శిక్షణతో 'శక్తి'గా మారారు. సీఆర్‌పీఎఫ్ 11వ బెటాలియన్ ఆధ్వర్యంలో 20 మంది గిరిజన మహిళలు 'ఓం శక్తి' గ్రూపుగా ఏర్పడ్డారు. సెంట్ ఫినాయిల్, సర్ఫ్, క్యాండిల్స్ తయారీలో శిక్షణ పొందారు. బెటాలియన్ అందించిన ముడి సరుకుతో ఉత్పత్తులు తయారు చేశారు. వీటిని మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో పీవో ప్రతీక్ జైన్ ఆవిష్కరించారు. వారికి సర్టిఫికెట్లు అందించి అభినందించారు. వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ 141 కమాండెంట్ ప్రీతి శ్రీ, గ్రూప్ సభ్యులు కొండ్రు సుధారాణి, సీతామహాలక్ష్మి, లత, హర్షిణి, వసంధర, తిరుమల, రాజ్యలక్ష్మి, హరిణి, వసంత, అనసూయ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

బడి పిల్లలు.. పుస్తకాలు రాశారు..!

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

దమ్మపేట, ఏప్రిల్ 23: రోజూ బడికి వెళ్లి చదువుకుంటున్న ఆ పిల్లలు.. ఏకంగా 'రచయితలు'గా మారారు..! తమ ఊహలకు, ఆలోచనలకు.. ఉపాధ్యాయుల సహకారంతో అక్షర రూపాన్నిచ్చారు. ఇలా ఏకంగా నాలుగు పుస్తకాలు రాసేశారు..!! మండలంలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ ఘనత సాధించారు. వీరు తమ తెలుగు టీచర్ సునంద సహకారంతో 'నవీన కథా వనం', 'కథా కదంబం', 'పెద్దయ్యాక', 'సమీక్షల సమాహారం' పేరుతో నాలుగు పుస్తకాలను రాశారు. పాఠశాలలో మంగళవారం ఈ నాలుగింటిని ఎంఈవో లక్ష్మి, హెచ్ఎం బజ్జూరి సరళ, తెలుగు ఉపాధ్యాయిని సునంద, 'తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' సీఈవో బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. నాలుగో పుస్తకాన్ని పిల్లలే ఆవిష్కరించారు. ఇక్కడి పిల్లల ఘనతను 'తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో నమోదు చేసినట్లు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో సాహితీ వేత్తలు నామా పురుషోత్తం, ఉపేందర్, మధుసూదన్ రాజు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మణుగూరు టౌన్, ఏప్రిల్ 23: పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక కిన్నెర కల్యాణ మండపంలో మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. తుమ్మల మాట్లాడుతూ.. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీని భూస్థాపితం చేయాలన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సీపీఐ నాయకుడు బొల్లోజు అయోధ్యాచారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తికి ఆటంకాలు కలగొద్దు

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 23: బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ అధికారి జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. జేకే ఉపరితల గనిలో ఆయన మంగళవారం ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో కలిసి పర్యటించారు. పని స్థలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి, రవాణకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, పూర్ణచందర్, చిన్నయ్య, శివప్రాసాద్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, శివకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు రావొద్దు

కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న బాబూరావు

అశ్వారావుపేట, ఏప్రిల్ 23: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సొసైటీల సీఈవోలను జిల్లా వ్యవసాయాధికారి(డీఏవో) బాబూరావు ఆదేశించారు. మండలంలోని అశ్వారావుపేట, నారాయణపురం సొసైటీల ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తనిఖీ చేశారు. సీఈవోలతో మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో టెంట్, కుర్చీలు,, తాగునీరు వంటి కనీస సదుపాయాలు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ధాన్యం తేమ శాతం తనిఖీ చేసిన తర్వాత రికార్డ్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం, స్థానిక వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడీఏ అఫ్జల్ బేగం, ఏవో వై.నవీన్, ఏఈవోలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం సందర్శన

దమ్మపేట, ఏప్రిల్ 23: స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలోగల జీసీసీ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి బాబురావు మంగళవారం సందర్శించారు. రైతులతో మాట్లాడారు. ధాన్యం తేమ 17 శాతం మించకూడదని అన్నారు. ధాన్యం రికార్డులను పరిశీలించారు. టెక్నికల్ ఏవో సాయినారాయణ, మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏఈవో దీప్తి పాల్గొన్నారు.

పల్లెకు పోదాం.. సేవలు చేద్దాం..

జెండా ఆవిష్కరిస్తున్న డీన్ హేమంత్ కుమార్

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 23: 'పల్లెకు పోదాం.. సేవలు చేద్దాం.. చలో చలో..!' అనుకుంటూ, ఆ విద్యార్థులంతా పల్లె బాట పట్టారు. స్థానిక వ్యవసాయ కళాశాల జాతీయ సేవాపథకం(ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం మంగళవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో ప్రారంభమైంది. ఈ విద్యార్థులు వారం రోజులపాటు (ఈ నెల 29 వరకు) గ్రామంలోనే ఉంటారు. రోడ్లు, కార్యాలయాలను శుభ్రపరచడం, మొక్కలు నాటడం, పశు వైద్య శిబిరం నిర్వహించడం, భూసార పరీక్షలు చేయడం, పంటల సాగులో ఉత్తమమైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం వంటి రకరకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ శిబిరాన్ని జిల్లా వ్యవసాయాధికారి బాబురావు ప్రారంభించారు. రైతులతో, గ్రామస్తులతో మమేకమై సేవాకార్యక్రమాలు చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. ముందుగా, ఎన్ఎస్ఎస్ పతాకాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్ ఆవిష్కరించారు. రవి హైబ్రిడ్ సీడ్స్ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఎం.రవి, సహాయ వ్యవసాయ సంచాలకులు అఫ్జల్ బేగం, వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ కె.గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ ఎం.రాంప్రసాద్, డాక్టర్ ఎస్.మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పి.రెడ్డి ప్రియ, డాక్టర్ ఆర్.రమేష్, వ్యవసాయ శాఖ అధికారులు నవీన్, సాయి నారాయణ, చంద్రశేఖర్, షాకీరా భాను తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

దాడి కేసులో ముగ్గురికి రిమాండ్

అశ్వారావుపేట, ఏప్రిల్ 23: దాడి కేసులో మాజీ సర్పంచ్ సహా ముగ్గురిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఎస్సై శివరామకృష్ణ తెలిపిన వివరాలు.. మండలంలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొడిమి సీత, ఆమె భర్త కొండ, సోదరులు కొడిమి వినోద్, వెంకన్నబాబు కలిసి గత నెల 25న అదే గ్రామానికి చెందిన ఒంటిపల్లి శివరామకృష్ణపై, అతడి తల్లి గంగమ్మపై దాడి చేశారు. వీరిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స అనంతరం వీరు ఈ నెల 1న ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. నలుగురు నిందితుల్లో ముగ్గురిని (సీత, కొండ, వినోద్) మంగళవారం అరెస్ట్ చేసి దమ్మపేట కోర్టులో హాజరుపరిచారు. కోర్టు 14 రోజులపాటు రిమాండ్ విధించడంతో నిందితులను సత్తుపల్లి జైలుకు పోలీసులు తరలించారు. మరో నిందితుడు వెంకన్నబాబును అరెస్ట్ చేయాల్సుంది.

వేధింపుల కేసు నమోదు

అశ్వారావుపేట, ఏప్రిల్ 23: భార్యను వేధిస్తున్న భర్తపై కేసు నమోదైంది. ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కాచారం గ్రామస్తుడు కాకాని నాగేంద్రరావుకు, అదే గ్రామంలోని నవ్యతో ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. వీరు ఏడాది క్రితం అశ్వారావుపేట మండలం భీమునిగూడెం రైతు తోటలో పని చేసేందుకు వలప వచ్చారు. నాగేంద్రరావు కొంతకాలంగా భార్యను అనుమానిస్తూ గొడవ పడుతున్నాడు. సోమవారం రాత్రి కూడా ఆమెతో గొడవకు దిగాడు. ఇనుప కడ్డీని కాల్చి ఆమెకు వాతలు పెట్టాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదైంది.

సారా స్వాధీనం

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 23 : గుడుంబా తయారు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎల్. జయశ్రీ నేతృత్వంలో సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం గ్రామంలో గుడుంబా తాయారు చేస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులకు అందింది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయశ్రీ తన సిబ్బందితో ఆ ప్రాంతంలో దాడులు నిర్వహించి 450 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, గుడుంబా కాస్తున్న సుశీలపై కేసు నమోదు చేశారు. దాడుల్లో భాగంగా రెండు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు.

8 కేజీల గంజాయి పట్టివేత

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23: బైక్‌పై తరలిస్తున్న 8కేజీల గంజాయిని పక్కా సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. ఒడిస్సాకు చెందిన జాను నాయక్ తన స్నేహితుడు సూరజ్‌తో కలిసి 8 కేజీల గంజాయిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు బైక్‌పై బయల్దేరారు. పక్కా సమాచారం మేరకు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కొత్తగూడెం పాతడిపో సెంటర్‌లో పోలీసులను చూసి వారు పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. క్లూస్ టీమ్ విజయ్‌కుమార్, రాజు, సిబ్బంది ఉన్నారు.

ఆధార్ సెంటర్ నిర్వాహకుడిపై ఫిర్యాదు

ములకలపల్లి, ఏప్రిల్ 23: స్థానిక ప్రధాన సెంటర్‌లోని ఆధార్ పే సెంటర్ వద్ద దాని నిర్వాహకుడు అనుచితంగా ప్రవర్తించాడంటూ పోలీసులకు ఓ మహిళ మంగళవారం ఫిర్యాదు చేసింది. ఖాతా నుంచి నగదు తీసుకునేందుకు వెళ్లిన తనతో ఆ పే సెంటర్ యజమాని అనుచితంగా ప్రవర్తించాడని పేర్కొంటూ, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరింది.

న్యాయవాదుల సంతాపం

మణుగూరు టౌన్, ఏప్రిల్ 23: జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది బచ్చలకూరి రామచంద్ర మృతిచెందారు. సంతాప సూచికగా మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులకు హాజరుకాలేదు.

26న మండల సమావేశం

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23 : లక్ష్మీదేవిపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

సారపాక, ఏప్రిల్ 23: సారపాకలో ఐటీసీ, పంచాయతీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ మంగళవారం ప్రారంభించారు. ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, పంచాయతీ ఈవో కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో ముచ్చటించిన నామా

పట్టణ ప్రజలతో కలిసి టిఫిన్ చేస్తున్న నామా నాగేశ్వరరావు

పాల్వంచ, ఏప్రిల్ 23 : ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి నామా నాగేశ్వరరావు మంగళవారం భద్రాచలం వెళ్తూ మార్గమధ్యంలో పాల్వంచలో కొద్ది సేపు ఆగారు. జాతీయ రహదారి పక్కన ఉన్న హోటల్ వద్ద కార్యకర్తలు, స్థానికులతో కలిసి టిఫిన్ చేసి టీ తాగారు. మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు, హోటల్ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం దమ్మపేట సెంటర్‌లోని కన్నా హోటల్‌లో టీ తాగారు.

పెద్దమ్మగుడిలో నామా పూజలు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 23 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మంగళవారం కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. భద్రాచలం నుంచి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యంలో పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపూరి రాజూగౌడ్, మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి, త్వైకాండో క్రీడాకారిని సింధూ తపస్వి, రమణమూర్తి నాయుడు ఉన్నారు.

పునరుద్ధరణ పనులను వెంటనే పూర్తిచేయాలి

మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 23 : కొత్తగూడెం పట్టణ పరిధిలోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రెండోరోజు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. గాజులరాజం బస్తీ, బూడిదగడ్డ, కూలీలైన్, హనుమాన్ బస్తీల్లో ఈదురుగాలులు, వడగండ్ల వానతో దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్‌లైన్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. నిర్విరామంగా పనులు కొనసాగించి విద్యుత్ సరఫరాను సత్వరమే పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. పేదల ఇండ్లు, గుడిసెలు నేలమట్టమై నిరాశ్రయులుగా మారారని, వీరికి పునరావాసం కల్పించడంతోపాటు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాసంగి వరిసాగు చేసిన రైతులకు నష్టం వాటిల్లిందని, రైతులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

పాల్వంచలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో మధు, తహసీల్దార్ వివేక్

పాల్వంచ, ఏప్రిల్ 23 : వచ్చేనెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో మధు మంగళవారం పరిశీలించారు. ఇందిరా ప్రియదర్శిని స్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాల, కేటీపీఎస్‌లోని డీఏవీ స్కూల్, ప్రభుత్వడిగ్రీ కాలేజీలోని పోలింగ్ కేంద్రాలను చూశారు. ఈ కేంద్రాల్లో గదులు, కరెంట్ సరఫరా, ఎన్నికలకు హాజరయ్యే ఉద్యోగులు, సిబ్బందికి వసతి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయన వెంట పాల్వంచ తహసీల్దార్ వివేక్, ఆర్ఐలు రవి కుమార్‌రెడ్డి, హచ్చా పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 23: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి కలిసి మంగళవారం పరిశీలించారు. సిబ్బంద